## పాఠము - 64

# అల్లాహ్ నామమున ప్రమాణము చేయుట

హజరత్ జందుబ్ బిన్ అబ్దుల్లా (రజి అల్లాహు అన్హు) ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) బోధనను ఈ విధముగా ఉల్లేఖించిరి:

ఒక వ్యక్తి అల్లాహ్ యొక్క ప్రమాణము చేసి "అల్లాహ్ ఫలానా వ్యక్తిని క్షమించడు"అని పలికినప్పుడు అల్లాహ్ ఇలా తెలిపెను: అతడెవడు నా నామమున ప్రమాణము చేయువాడు, నేను ఫలానా వ్యక్తిని క్షమించనని. నేను అతనిని క్షమించితిని, ప్రమాణము చేసిన వ్యక్తి అమలు (కార్యములు) వృధా చేసితిని. *(ముస్లిం)*

హజరత్ అబూ హురైరా (రజి అల్లాహు అన్హు) పై హదీసును ఈ విధముగా విశదీకరించిరి:

"ఆ వ్యక్తి ఒక మంచి భక్తుడని, అతను పలికిన పలుకులు అతనిని ఇహపర లోకాలని నాశనము చేసివేసెను."

## దీనిలో 5 ప్రకరణములు కలవు

1) అల్లాహ్‌ను పూచీ పెట్టి ప్రమాణము చేయుట నిషిద్ధము.
2) నరకము ప్రతి ఒక్కని సమీపములో ఉన్నది.
3) స్వర్గము కూడా అదే విధముగా సమీపములో ఉన్నది.
4) పై హదీసుతో ప్రవక్త ఈ హదీసు ధృవపరచబడెను: "కొన్ని సమయము లలో మానవుడు తన ఇహపర లోకములను నాశనము చేయుట (అగుట) కు కారణమైన పలుకులు పలుకును."
5) కొన్ని సమయములలో మనము ఊహించని రీతిలో అల్లాహ్ మనలను క్షమించును.